# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

డిజిటల్ పత్రిక

సోమవారం
16.02.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


హర హర మహాదేవ శంభో శంకరా



లోపలి పేజీల్లో..

## నేనే రాజు..నేనే మంత్రి వ్యాఖ్యల

# వక్రీకరణ



**గెలిస్తే పొంగిపోవడం.. ఓడిపోతే కుంగిపోవడం తెలియదు**

**రాష్ట్రంలోని అన్ని తండాల్లో బీటీ రోడ్ల నిర్మాణం**

**గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రణాళికలు**

**సీఎం రేవంత్ రెడ్డి**

**నేనే రాజు.. నేనే మంత్రి అంటూ తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలకు తనదే బాధ్యత అని చెప్పానని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. గెలిస్తే పొంగి పోవడం.. ఓడిపోతే కుంగిపోవడం తనకు తెలియదన్నారు. వచ్చే 20 ఏళ్లు కూడా పేదల సంక్షేమం కోసం తాను పని చేస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.**

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 :**

రాష్ట్రంలోని అన్ని తండాల్లో బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రహదారులు లేని తండాలే ఉండకూడదన్నారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో సంత్ శ్రీ సేవా లాల్ జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో, మంత్రి లక్ష్మణ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనలో లంబాడా యువకులు ప్రత్యేక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రతి తండాలో ప్రభుత్వ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. 4 నెలల్లో 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పూర్తి చేసుకోబోతున్నానన్నారు. తన 20 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో లంబాడా యువకులు అండగా నిలబడ్డారని గుర్తు చేసుకున్నారు. గిరి జనుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రణాళికలు రచి స్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తండా లకు సోలార్ ప్లాంట్ల ద్వారా విద్యుత్ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. 100 నియో జకవర్గాల్లో రూ. 20 వేల కోట్లతో యంగ్ ఇండి యా స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. బాగా చదువుకుంటే .. భవిష్యత్ తరాలు బాగుపడతా యని సూచించారు. చదువు వల్ల కీలక పద వులు వస్తాయంటూ గిరిజన యువతకు సోదా హరణగా వివరించారు. నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లండి.. ప్రభుత్వం మీకు అండగా ఉం టుందని సీఎం వారికి భరోసా ఇచ్చారు.తాము పాలకులం కాదని.. సేవకులమని సీఎం రేవం త్‌రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసి వారికి మేలు చేశామన్నారు. దళితులకు నాలుగు మం త్రులు, స్పీకర్ పదవి ఇచ్చామని వివరిం చారు. గతంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దళితుడికి సీఎం పదవి ఇస్తా నని మాట తప్పారంటూ మం డిపడ్డారు. దళి తుడిని స్పీకర్ చేసి అధ్యక్షా అని పిలిచేలా తాను చేశానన్నారు. ప్రజా తీర్పును అవమానించేలా మాట్లాడవద్దంటూ హితవు పలికారు. నేనే రాజు.. నేనే మంత్రి అంటూ తాను చేసిన వ్యా ఖ్యలను వక్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలకు తనదే బాధ్యత అని చెప్పానని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. గెలిస్తే పొంగిపోవడం.. ఓడిపోతే కుంగిపోవడం తనకు తెలియదన్నారు. వచ్చే 20 ఏళ్లు కూడా పేదల సంక్షేమం కోసం తాను పని చేస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రక టించారు.

# పాక్ చిత్తు



7లో..

**శివమెత్తిన ఇషాన్..**

**వరల్డ్‌కప్‌లో 8-1తో పాక్‌పై టీమిండియా పైచేయి**

**పాక్‌తో 'గ్రేటెస్ట్ రైవల్రీ అనేది ఉత్తమాటే'**

## నేడు 'పుర'పాలకవర్గాల కొలువు

**11 గంటలకు సభ్యుల ప్రమాణం**


**12:30 గంటలకు మేయర్ చైర్‌పర్సన్లు..**

**ఆ తర్వాత డిప్యూటీ మేయర్, వైఎస్ చైర్‌పర్సన్ల ఎన్నిక**

**చేతులెత్తే విధానంలో ఎన్నిక**

**పార్టీ అభ్యర్థులకు విప్ జారీ**

**ఎక్స్ అఫీషియో సభ్యులు కీలకం**



8లో..

# జగిత్యాల ఎపిసోడ్‌కు ఫుల్‌స్టాప్

## ఒక్కటైన నేతలు..కాంగ్రెస్ అధిష్టానం కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 15:** గత కొద్ది రోజులుగా జగిత్యాల కాంగ్రెస్ రాజకీయాల్లో సెగలు పుట్టించిన అంతర్గత విభేదాలు ఎట్టకేలకు సద్దుమణిగాయి. ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ సవాంగ్ రంగప్రవేశం చేసి, ఇరు వర్గాల నేతలతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో జగిత్యాల ఎపిసోడ్‌కు ముగింపు పడినట్లు అయింది.ఏఐసీసీ సెక్రటరీ సవాంగ్.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డితో విడివిడిగా, అనంతరం కలిసి చర్చలు జరిపారు. పార్టీ అంతర్గత విషయాలను రోడ్డుపైకి తీసుకురావడం వల్ల కేడర్‌లో అయోమయం నెలకొంటుందని ఆయన సున్నితంగా హెచ్చరించారు. క్రమశిక్షణే ముఖ్యమని, పార్టీ తీసుకునే తుది నిర్ణయానికి ఇరువురు నేతలు కట్టుబడి ఉండాలని సవాంగ్ స్పష్టం చేశారు. ఐక్యత చాటాలని, రాబోయే ఎన్నికలు, పార్టీ బలోపేతం దృష్ట్యా నేతలు కలిసి పనిచేయాలని సూచించారు.ఈ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం పదవుల కేటాయింపుపై జరిగింది. పార్టీ కోసం కష్టపడి, జెండా మోసిన నిజమైన కార్యకర్తలకు, పాత తరం నాయ కులకే మున్సిపల్ చైర్మన్ వంటి కీలక పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టా నం నిర్ణయించింది. ఇది జీవన్ రెడ్డి వర్గానికి కొంత ఊరటనిచ్చే అంశంగా కనిపిస్తోంది.తొలి నుంచి జీవన్ రెడ్డి వాదిస్తున్నట్లుగా.. పార్టీని నమ్ముకుని ఉన్న వారికే ప్రాధాన్యత ఇవ్వాలన్న సూచనను ఏఐసీసీ పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. సంజయ్ కుమార్ కూడా పార్టీ ప్రయోజనాల దృష్ట్యా సర్దుకుపోయేందుకు అంగీకరించినట్లు తెలుస్తోంది.ఈ భేటీతో జగిత్యాల కాంగ్రెస్‌లో నెలకొన్న అనిశ్చితి తొలిగిపోయింది. నేతలు ఇద్దరూ కలిసి పనిచేస్తామని హామీ ఇవ్వడంతో కార్యకర్తలు ఊపిరి పీల్చుకుంటున్నారు.



**గత కొద్ది రోజులుగా జగిత్యాల కాంగ్రెస్ రాజకీయాల్లో సెగలు పుట్టించిన అంతర్గత విభేదాలు ఎట్టకేలకు సద్దుమణిగాయి. ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ సవాంగ్ రంగప్రవేశం చేసి, ఇరు వర్గాల నేతలతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో జగిత్యాల ఎపిసోడ్‌కు ముగింపు పడినట్లు అయింది.**

### లొంగిపోయిన మావోయిస్టులకు

## తక్షణ ఆర్థిక సాయం, పునరావాసం

**తెలంగాణ డీజీపీ పిలుపు**




అండర్‌గ్రౌండ్‌లో ఉన్న మావోయిస్టులు వెంటనే లొంగిపోయి జనజీవన స్రవంతి లోకి రావాలని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపును మరోసారి తెలంగాణ పోలీసులు పునరుద్ఘాటించారు. గత రెండు సంవత్సరాల్లో 588 మంది మావోయిస్టులు లొంగిపోయారని, తెలంగాణాకి చెందిన 15 మంది క్యాడర్‌లు కూడా లొంగిపోవాలని డీజీపీ పిలుపునిచ్చారు. జన జీవన స్రవంతిలోకి వచ్చి శాంతి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. లొంగిపోతే తక్షణ ఆర్థిక సాయం, పునరావాసం కల్పిస్తామని మావోలకు డీజీపీ హామీ ఇచ్చారు. కుటుంబాలతో గౌరవప్రదమైన జీవితం గడపాలని సూచించారు. సమాజంలో గౌరవంతో, స్వేచ్ఛతో, కుటుంబ సభ్యులతో కలిసి జీవించేందుకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని ప్రభుత్వం తరపున హామీ ఇచ్చారు. శాంతి, అభివృద్ధి, సమాజ నిర్మాణం కోసం అందరూ కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అండర్‌గ్రౌండ్ జీవితం విడిచి కుటుంబాలతో కలసి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపు ఇచ్చారు.

# ఘనంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి

- గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీలో భక్తి, ఉత్సాహ వాతావరణం
- ఏటిగడ్డ కిస్టాపూర్‌లో సంప్రదాయంగా నిర్వహించిన కార్యక్రమాలు

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ ప్రాంతాల్లో ఆదివాసీ, బంజారా సమాజ ఆధ్యాత్మిక మార్గదర్శి శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే కాలనీల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఇళ్ల ముందు రంగోలీలు వేసి, వీధులను జెండాలు, పతాకాలతో అలంకరించారు. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు భక్తి గీతాలు ఆలపించగా, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ఉత్సాహాన్ని జోడించారు. కాలనీ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఘనంగా సాగింది. చేతుల్లో జెండాలు పట్టుకుని యువత చేసిన జై సేవాలాల్ నినాదాలతో పట్టణ వీధులు మార్మోగాయి. ర్యాలీని చూసేందుకు ప్రజలు రహదారుల వెంట నిలబడి అభినందనలు తెలిపారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో బంజారా ప్రజలు సేవాలాల్ మహారాజ్ జీవితం, బోధనలను స్మరించారు. ఈ సందర్భంగా బంజారా పెద్దలు మాట్లాడుతూ... 18 వ శతాబ్దంలో జీవించిన ఆయన బంజారా, లంబాడీ సమాజాలకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేసి ఐక్యత, నిజాయితీ, అహింస వంటి విలువలను బోధించారు అన్నారు. సమాజంలో ఉన్న మద్యపానం, మూఢనమ్మకాలు, విభేదాలను తగ్గించేందుకు కృషి చేసిన మహనీయుడిగా గుర్తింపు పొందారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకం. ఆయన చూపిన దారిని అనుసరిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. చెడు అలవాట్లను విడిచిపెట్టి చదువు, కృషితో ఎదగాలి. ఐక్యతతో ఉంటే ఎలాంటి కష్టమైనా జయించగలం అన్నారు. మన ఆత్మగౌరవం, మన సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్ని తెలిపారు. ఈ కార్యక్రమం లో బంజారా పెద్దలు, మహిళలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.





# అతినమ్మకమే కొంపముంచిందా?

**కోవర్టుల ఎత్తులకు కొట్టుకపోయిన హస్తం పార్టీ**

**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలిందన్నది వాస్తవం. గత మున్సిపల్ ఎన్నికల్లో ప్రతిపక్ష హోదాలో ఉండి నాలుగు సీట్లు గెలుచుకుంటే, ఇప్పుడు అధికారంలో ఉండికూడా అయదు స్థానాలకే పరిమితం అవ్వడం నాయకత్వ లోపంగా స్పష్టమైంది. ఓవైపు స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ పలు అభివృద్ధి పనులు చేస్తున్నపటికీ, పార్టీలోని కొందరు నాయకుల తీరు పట్ల ప్రజల్లో వ్యతిరేకత వినిపిస్తుంది. ఇదిలా ఉండగా.! 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ కొందరి లోకల్ లీడర్ల మాటలువిని అప్పుడున్న బిఆర్ఎస్ పాలకవర్గం పై బలవంతపు అవిశ్వాస తీర్మానం పెట్టించి కాంగ్రెస్ పార్టీ బి ఫామ్ లతో గెలిచిన కౌన్సిలర్ లను కాదని అప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని చైర్మన్, వైస్ చైర్మన్ లుగా గద్దెనెక్కించడం అప్పట్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ కనీసం వార్డు ఇంచార్జి లను కూడా నియమించకపోవడంతో ప్రజలకు పార్టీని చేరువచేయడంలో విఫలమైందని చెప్పొచ్చును. అభ్యర్థుల ఓటమికి ప్రధాన కారణాలు సీట్ల సర్దుబాటు సరిగ్గా చేయకపోవడం, వార్డుల్లో ఉన్న ముఖ్య కార్యకర్తలను సరిగ్గా సమన్వయం చేయకపోవడం, వార్డులో సీటు ఇచ్చేముందు కార్యకర్తలను కూర్చుండబెట్టి వారి అభిప్రాయాలను సేకరించి సీటు ఇవ్వకపోవడం, పార్టీలో ని సీనియర్ నాయకుల కార్యకర్తల అభిప్రాయాన్ని తీసుకోకపోవడం, అభ్యర్థి వ్యక్తిత్వాన్ని ప్రత్యర్థి యొక్క బలాబలాలను బేరీజు వేసుకొని టికెట్ ఇవ్వకపోవడం, కొద్దిమంది పార్టీ బలం మీద మాత్రమే ఆధారపడి నారు అందుకే ఓటమిపాలయ్యారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి పేరును ముందే ప్రకటించడం పార్టీ వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత చోటుచేసుకుంది.అదీగాక.! కాంగ్రెస్ పార్టీలో కొందరు నాయకులు ప్రతిపక్ష బిఆర్ఎస్‌తో చేతులుకలిపి కొన్నిస్థానాలను కావాలని ఓడగొట్టినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో కోవర్టులున్నారని సొంత పార్టీ నేతలే ఆరోపిస్తుండడం గమనార్హం. ఇది ముమ్మాటికీ సీట్ల సర్దుబాటేనంటూ ప్రజల్లో బహిరంగ వాదనలు వినిపిస్తున్నాయి. దానికి నిదర్శనం కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపుతోనే బహిర్గతం అయ్యింది. పార్టీకోసం కష్టపడి గెలుపు ధీమా కల్గిన అభ్యర్థులను కాదని అసలు పార్టీకి ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులకు బి ఫామ్‌లు ఇవ్వడం చూస్తేనే స్పష్టమవుతుంది. స్వంత పార్టీ నేతల మధ్య సఖ్యత లోపించడంతో పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసే నాయకుడు కరువయ్యాడు. అదీగాక.! కార్యకర్తలకు ఆపదలో అండగా ఉంటూ నేనున్నా అని భరోసానిచ్చే లీడర్ కాంగ్రెస్ పార్టీలో లేకపోవడం ప్రతిపక్ష బిఆర్ఎస్‌కు కలిసొచ్చిందని చెప్పొచ్చు.




# తిరుమలగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ ఎవరు?

**వాస్తవం : తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పై బిఆర్ఎస్ విజయ దుంకా మోగించి చైర్మన్ పీఠం సొంతం చేసుకుంది. బి ఆర్ ఎస్ వర్గం నుంచి చైర్మన్ ఎవరన్నది స్పష్టంగా తెలుస్తుంది. మరి వైస్ చైర్మన్ స్థానం ఎవరికి వస్తుందోనని స్థానికుల్లో తీవ్ర చర్చలు వినిపిస్తున్నాయి. గెలిచిన అభ్యర్థులందరు భారీ మెజారిటీ తో గెలిచినవారే అయితే.! సీనియారిటీ, రూరల్ ఏరియా పరంగా చూసినట్లయితే భూక్యా యాకుబ్ నాయక్ కు దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.!అధికార పార్టీ నుంచి చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించుకున్న అభ్యర్థిని చిత్తుగా ఓడించిన 11వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏమోజు గోవిందమ్మ కు వైస్ చైర్మన్ పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు బిఆర్ఎస్ పార్టీ నుండి 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బత్తుల శకుంతలకు వయసు రీత్యా చివరి అవకాశంగా వైస్ చైర్మన్ స్థానం ఇచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇదిలా ఉండగా.! చైర్మన్ పీఠం ఒకరికి డిక్లర్ అయింది వాస్తవం కానీ! అధికార ప్రతిపక్ష పార్టీల నుండి ఊహించని పరిణామాలు జరుగుతాయన్నది విశ్వసనీయ సమాచారం.








భూక్యా యాకుబ్ నాయక్


ఏమోజు గోవిందమ్మ


బత్తుల శకుంతల

# సీఎం కప్ పోటీల్లో కాటారం గురుకుల బాలికల సత్తా

## ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం

**వాస్తవం:కాటారం**



భూపాలపల్లి జిల్లా చెల్పూర్ మండలం లో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో కాటారం గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. కోకో, కబడ్డీ, వాలీబాల్ విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను దక్కించుకున్నారు.విద్యార్థినుల విజయంపై డీఎస్ఓ రఘు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. నాగలక్ష్మి మాట్లాడుతూ..క్రీడల్లో విద్యార్థినులు సాధించిన విజయాలు పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నా రు. వైస్ ప్రిన్సిపల్స్ సరిత, కల్పన, పీడీ గౌతమి, పీఈటీ శ్రీవిద్యతో పాటు ఉపా ధ్యాయ బృందం విద్యార్థినులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# అంగడికిష్టాపురంలో ఘనంగా బ్రహ్మోత్సవాల ప్రారంభం

**మార్కుక్,వాస్తవం:**



మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయంలో పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజున ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఉదయం 9.30 గంటలకు గణపతిపూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపస్థాపన, ఋత్విక్ వరణం, నాందీ మాతృకాపూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణం తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించగా, రాత్రి 7 గంటలకు నందివాహన సేవ, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తి శ్రద్ధల మధ్య జరిగాయి.నేడు సోమవారం కార్యక్రమాలు: ఉదయం 7 గంటలకు ప్రాతఃకాల పూజ, అభిషేకం, బ్రహ్మాది కళశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ, త్రిశూల స్థాపన, మూల మంత్ర హవనాలు నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు ప్రదోషకాల పూజ, సాయంఔపాసన జరగనుండగా, 6.30 గంటలకు నందివాహన సేవ, హారతి, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త, పూజారి గుండుంబట్ల వెంకట నరసింహా శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి, ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గుప్తా, ఉప సర్పంచ్ సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్, నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, ఆంజనేయులు, నరసింహా చారి, యూత్ నాయకులు శ్రీధర్ రెడ్డి, రాము గౌడ్, ఆలయ పూజారులు సృజన్ శర్మ, సహాయకులు వీరేశం, గ్రామ ఉమా మహేశ్వర స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించగా, భక్తులకు అన్న దాన ఏర్పాట్లు కూడా చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.



# ఘనంగా బండ్ల ఊరేగింపు

**మార్కుక్,ఫిబ్రవరి 15**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నరసన్నపేట–చేబర్తి గ్రామ మధ్యలో వెలసిన మల్లన్న స్వామి వార్షిక ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రా రంభమయ్యాయి. తొలి రోజు కార్యక్రమంలో నిర్వహించిన బండ్ల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు అలంకరించిన ఎడ్ల బండిలో మల్లన్న స్వామి చిత్రపటాలను ప్రతిష్ఠించి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. డప్పుల వాయిద్యాలు, భక్తి గీతాల నడుమ సాగిన ఈ ఊరేగింపులో మహిళలు బోనాలు, కుంకుమార్చనలు సమర్పించి స్వామివారిని ప్రార్థించారు.గ్రామంలోని యువత, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ వీధులు మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించగా, నేడు మల్లన్న పరిణయం, అగ్నిగుండాల తొక్కడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు ఆలయ ప్రధాన పూజారి నీరుగంటి బాల య్య తెలిపారు. శాంతి భద్రతల కోసం పోలీసులు బందో బస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ చంద్రం, సర్పంచ్ బాల్ నర్సయ్య, ఉపసర్పంచ్ రాంరెడ్డి, వార్డు సభ్యులు మహిపాల్ రెడ్డి, యాదవ్ సంఘం నాయ కులు నర్సింలు, భూకల మల్లేశం, పర్వతాలు, కనకయ్య, బాలయ్య, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, యాదవ్ సంఘశీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయ మైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే మహా శివరాత్రి జాతర, మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం ప్రకటించారు. అధికారులు అందరు వేములవాడ మహా శివ రాత్రి జాతర, ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజావాణి కార్య క్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.






# వేములవాడ రాజన్నకు మంత్రి పొన్నం పట్టు వస్త్రాలు సమర్పణ



**వాస్తవం: వేములవాడ ఆర్ సి**

మహా శివరాత్రి సందర్భంగా భీమేశ్వరాలయంలో శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారికి సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విలేఖరులతో మాట్లాడుతూ...వేములవాడ ప్రాముఖ్యత కలిగిన దేవాలయం.ఆనాడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం పోరాటం చేశాం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేబినెట్ మంత్రులు శాసన సభ్యుడు చొరవతో వేములవాడ ఆలయం అభివృద్ధి చేస్తున్నాం.వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్న..రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయం ,సమ్మక్క సారలమ్మ ఆలయం పేదల దేవుడు ప్రజల విశ్వాసంతో ప్రభుత్వం ఈ ఆలయాలను అభివృద్ధి చేస్తుంది..పేదల పట్ల ప్రభుత్వం సానుకూలతగా ఉందని చెప్పడానికి వేములవాడ సమ్మక్క సారలమ్మ ఆలయాల అభివృద్ధి వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో ప్రజా పాలనచేస్తున్నామన్నారు.

# రాజన్న ఆలయంలో ప్రైవేట్ వ్యక్తుల ప్రవేశం

## విచారణకు బీజేపీ డిమాండ్

**వాస్తవం : వేములవాడ**



వేములవాడలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా జరుగు తున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం (రాజన్న ఆలయం) విస్తరణ పనుల నడుమ వివాదం చెలరేగింది. ఆల యంలోకి అర్చకులకు మాత్రమే ప్రవేశం ఉండే నిబంధనలు ఉన్నప్పటికీ, కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆలయంలోకి వెళ్లి పూజలు నిర్వహించారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీశాయి.ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ జరిపిం చాలని, ఆలయంలోని సీసీ కెమెరాల ఫుటేజ్‌ను ప్రజలకు వెల్లడించాలని బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ డిమాం డ్ చేశారు ప్రతాప రామ కృష్ణ మాట్లాడుతూ....దేవస్థాన నియమ నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాలని, ఎవరైనా ప్రత్యేక అనుమతులతో లేదా ప్రభావంతో ఆలయం లోకి ప్రవేశించి ఉంటే అది భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్య అవుతుందని పేర్కొన్నారు.భక్తుల విశ్వాసానికి భంగం కలగకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, అవసరమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటనపై దేవస్థానం అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని, వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని స్థానికులు కూడా కోరుతున్నారు.

# చేబర్తి ఉపసర్పంచ్‌కు పితృవియోగం



**మర్కుక్,వాస్తవం:** మండల పరిధిలోని చేబర్తి గ్రామ ఉప సర్పంచ్ బొగ్గుల శ్రీకాంత్ తండ్రి బొగ్గుల బాలమల్లు (80) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ప్రజా ప్రతినిధులు జెడ్పిటిసి రామచంద్రం, వైస్ ఎం పీపీ మంద బాల్ రెడ్డి, సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ స్వామి మృతుని కుమారులు భాస్కర్ శ్రీను శ్రీకాంత్‌లను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు బాల్ నర్సయ్య,టప్ప రాజు, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# అహ్మాదిపుర్ కూడవెల్లి వాగుకు జలకళ

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి :**

రైతుల సాగునీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గత మూడు రోజులు ముందు గజ్వేల్ మండలం కొడకండ్ల లోని మల్లన్న సాగర్ కెనాల్ నుండి కొండపోచమ్మ వెళ్లే గేట్ నుండి కూడ వెళ్ళి వాగులోకి రైతులతో కలిసి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి నీటిని విడుదల చేశారు. ఆదివారం మహా శివరాత్రి సందర్భంగా మల్లన్న సాగర్ వాగు నుంచి నీటి విడుదల చేపట్టడంతో అహ్మాదిపుర్ కూడవెల్లి వాగులో ప్రవాహం పెరిగింది. దీంతో గ్రామ రైతులు, కాంగ్రెస్ నాయకులు యువకులు కలిసి గోదావరి జలాలకు పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టి సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వాగునుంచి నీటిని విడుదల చేయించి నందుకు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కృతజ్ఞతలు



తెలుపుతున్నామని పేర్కొన్నారు. చుట్టూ గ్రామాల్లోని వేల ఎకరాలకు సాగునీరు అందడంతో రైతులు వరిపంటకు సాగునీరు పుష్కలంగా అందుతున్నది పంట పొలాలు ఎండిపోకుండా నీటిని విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని స్పష్టం చేశారు. అయితే రబీ సాగు పూర్తయ్యే వరకు నీటిని వృధా చేయకుండా పంట పొలాలకు మాత్రమే వినియోగించుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ గజ్వేల్ రామచంద్రం రెడ్డి, గ్రామ అధ్యక్షుడు అందోల్ నరసింహులు, మంద నరసింహులు, శనిగారి మల్లేశం, ఆకుల ప్రభాకర్, నరేందర్ రెడ్డి, బోయిని రామ చంద్రం, ఆర్ముల రామ చం ద్రం, కుర్మ బిరయ్య, సంతోష్ రెడ్డి, రాజ్ కుమార్, బిక్షపతి, యూత్ అధ్య క్షుడు నరేష్ నరేందర్ రెడ్డి, మనోజ్, వంశీ,శశి గౌడ్, కనకరాజు,రాజు,స్వామి సభ్యులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణానికి

# పుస్తె మెట్టలు

**- సొంత ఖర్చులతో అందించిన తాడూరి సరస్వతి రమేష్ దంపతులు**



**వాస్తవం: మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ళ ఊకల్ గ్రామంలోని ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అర్చకుల మంత్రోచ్చారణ మధ్య శివపార్వతుల కల్యాణం అంగరంగా వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి దాత తాడూరి రమేష్ సరస్వతి దంపతులు (లక్ష్మీ సరస్వతి జ్యువలరీ మరిపెడ బంగ్లా) పుస్తెమట్టెలు అందించారు. ఆది దంపతుల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తప్పెట్ల శ్రీను, ఉప సర్పంచ్ బోర మల్లయ్య, భూక్య కాల్య నాయక్, కలంచర్ల చిన్న తిరపయ్య, మట్టపల్లి వెంకటమల్లు, చిత్తలూరి రవి, మామిళ్ళ వెంకన్న, కారింగుల నాగేష్, నందారపు ఉపేందర్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**మార్కుక్‌లో శివపార్వతుల కళ్యాణం**
**దామరకుంటలో రామలింగేశ్వర స్వామి పరిణయ మహోత్సవం**

**మార్కుక్ , వాస్తవం:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా శైవక్షేత్రాల్లో భక్తి పారవశ్యం నెలకొంది. మార్కుక్ కేంద్రంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించగా, దామరకుంటలో శ్రీ రామలింగేశ్వర స్వామి పరిణయ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుంచే ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, రుద్రపారాయణాలు, మహానైవేద్యాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా సాగింది. పెద్ద ఎత్తున భక్తులు హాజరై తాళిబొట్టు దర్శనం చేసుకుని



మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా దామరకుంటలో రామలింగేశ్వర స్వామి పరిణయ వేడుకలు బాజాభజంత్రీల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కరకపట్ల, కాశిరెడ్డిపల్లి గ్రామాల శివాలయాల్లోను ఆదిదంప తుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని శివాలయాల దగ్గర రాత్రంతా జాగరణ, భజన కార్యక్రమాలు జరిగాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్, మర్కుక్ ఉప సర్పంచ్ సాయిని మహేష్, దామర కుంట మాజీ సర్పంచ్ స్వప్న వెంకటేష్ యాదవ్, నాయకులు కొమురయ్య, నర్సింలు, ఆంజనేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా

# జల లింగ అభిషేకం



**వాస్తవం : అందోల్**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా ఫసల్ వాది గ్రామంలోని శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో భారత దేశంలోని ఎంతో ప్రతిష్టాత్మకంగా 1008 నదులలో తీర్థజలాలను సేకరించి చేపట్టిన జలలింగ అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో చేపట్టిన గరక పూజలో భాగంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా నదీ జలాలతో కూడిన బిందెను తలపై పెట్టుకొని ఆమ్లయనం చుట్టూ తిరిగి జలలింగానికి అభిషేకించారు. అనంతరం జలలింగం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది శివ భక్తులు పాల్గొన్నారు.

# ప్రయాణప్రాంగణంలో బైక్ స్టాండ్

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ప్రక్క ఉన్న ప్రయాణ ప్రాంగణం బైక్ స్టాండ్‌గా మారింది. ప్రయాణికులకు సౌకర్యంగా నిర్మించిన బస్టాండ్ లో బైక్ స్టాండ్ మారడంతో ప్రయాణికులకు ఇబ్బందులకు గురవుతుంది. దూర ప్రయాణానికి వెళ్లేవారు వచ్చి తమకున్న వెహికల్‌లను బస్ స్టాండ్‌లో పెట్టి వెళ్తుండగా బస్సు కోసం వేచిచూసే ప్రయాణికులు అసౌకర్యాన్ని గురై రోడ్డుపక్క ఉన్న బెంచీలపై ఉండే పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహన యజమానులు తమకున్న వాహనం ఎండ, వర్షం కాలంలో నష్టం జరగ కుండా ప్రయాణ ప్రాంగణంలో వెహికల్ స్టాండ్ చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రజల కోసం నిర్మించిన చందుర్తి ప్రయాణ




ప్రాంగణంలో ద్విచక్ర వాహనాలు పెట్టకుండా ప్రయాణికులకు సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పూజలు



**వాస్తవం : ఆందోల్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో పండగను భక్తిశ్రద్ధ లతో జరుపుకున్నారు. ఉదయం నుండే భక్తులు ఆధ్యాత్మిక చింతనతో ఆయా గ్రామాలలోని శివాలయాలను దర్శించుకున్నారు. జోగిపేట పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం జోగినాథ టెంపుల్ పార్వతీశాలయంలో భక్తులు బారులు తీరి శివుని దర్శించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక్కపొద్దులతో భక్తులు నియమ నిష్ఠలతో ఉండి సాయంత్రం వేళలో ఆయా దేవాలయాల వద్ద ఒక్కపొ ద్దులు వదిలారు. మండలంలోని మొత్తం శివాలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి.

# బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్**

**వాస్తవం : కొనరావుపేట**



బంజారా సమాజానికి దారిదీపంగా నిలిచి ధర్మం, సేవ, సమానత్వం మార్గాన్ని చూపించిన మహానుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామ సర్పంచ్ వంకాయల గౌతమి ప్రశాంత్ కొనియాడారు. కొండాపూర్ పరిధిలోని హనుమాన్ తండలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆవశ్యకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలవాలని, ఆయన చూపిన బాటలో నైతిక విలువలను పెంపొందించుకోవాలని కోరారు. సమాజంలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. సేవాలాల్ చూపిన అహింసా మార్గం, పర్యావరణ పరిరక్షణ, వ్యసనాలకు దూరంగా ఉండాలనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు సాంప్రదాయ వేషధారణలతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో తండా పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతిని ఘనంగా జరుపుకున్నారు.



అందరికీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేములవాడలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**టోల్ ఫ్రీ నెంబర్ 18004252038**

**భక్తులు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**




**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే మహా శివరాత్రి జాతరలో భాగంగా వివిధ శాఖల అధికారులను సమన్వయం చేస్తూ.. భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులకు సలహాలు, సూచనలు అందించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. టోల్ ఫ్రీ నెంబర్ 18004252038. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా శ్రీ చైతన్య పాఠశాల 5వ బ్రాంచ్ వార్షికోత్సవం




**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

కొంపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాల 5వ బ్రాంచ్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ బి.ఎన్. రెడ్డి, కొంపల్లి జోన్ -2 ఏజీఎం కె.శ్రీనివాసరావు, స్థానిక సురక్ష హాస్పిటల్ డాక్టర్ శ్రీనాథ్, రియల్ ఎస్టేట్ ఎంటర్ప్రెన్యూర్ శైలేందర్ పాల్గొన్నారు. అందరూ కలిసి జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సరస్వతీ దేవి స్వాగత నృత్యం, మధుర గీతాలాపనలతో అతిథులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రమశిక్షణ, కృషి, పట్టుదల అనే మూడు మంత్రాలతో ముందుకు సాగితే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, శ్రీ చైతన్య విద్యార్థులు ఇప్పటికే ఎన్నో విజయాలను సాధిస్తున్నారని తెలిపారు. ముఖ్య అతిథులు ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ విద్యారంగంలో అగ్రగామిగా నిలిచిన శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి 5వ శాఖ భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్స్ నాగమణి, చందు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, ఐఐటీ, మెడికల్ సీట్లలో ర్యాంకులు సాధించడం, ఒలింపియాడ్ పరీక్షల్లో ఉన్నత ఫలితాలు సాధించడం వంటి విజయాలు శ్రీ చైతన్య పాఠశాల ప్రత్యేకత అని వివరించారు. వార్షికోత్సవంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, నాటికలు, దేశభక్తిని పెంపొందించే ప్రదర్శనలు, రావణ సంహారం, ఆపరేషన్ సింధూర్, తల్లిదండ్రులు- చిన్నారులు కలిసి చేసిన నృత్యాలు, ఉపాధ్యాయులు -విద్యార్థులు కలిసి చేసిన డాన్సులు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో అకడమిక్ స్టేట్ కోఆర్డినేటర్ సి.రవి, సీబీఎస్సీ కోఆర్డినేటర్ రవికుమార్, అసోసియేట్ కోఆర్డినేటర్ సోమేశ్, ప్రైమరీ కోఆర్డినేటర్లు అన్నపూర్ణ, లావణ్య, కావ్య, అకడమిక్ డీన్ గోవింద్, ఐపీఎల్ ఇన్‌చార్జి సీతారాం, ఐకాన్ ఇన్‌చార్జి రాములు, ఎంపీఎల్ ఇన్‌చార్జి సందీప్, వైస్ ప్రిన్సిపల్ కేశవ, ప్రైమరీ ఇన్‌చార్జి వాసవి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి విజయ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయ వంతం చేశారు.

# శివనామ స్మరణతో శివాలయాలు



**వాస్తవం : దౌల్తాబాద్:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర ఆలయం, మండల పరిధిలోని దొమ్మాట గాజులపల్లి, దక్షిణ కాశీ కైలాసేశ్వర ఆలయంలో శ్రీరామ్ చరణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొమ్మాట, గాజులపల్లి దక్షిణ కాశీ కైలాసేశ్వర ఆలయంలో శ్రీరామ్ చరణ్ శర్మ గురూజీ తో కలిసి మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చిన సాధువులు, రుద్రాభిషేకం, లింగార్చన, మహా అభిషేకం, పంచామృత పూజ, బిల్వపత్రార్చన వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, గంగా జలంతో అభిషేకం చేసి భక్తులకు మహా మంగళహారతి సమర్పించారు.

# రోడ్డు నిర్మించాలని సర్పంచ్‌కి వినతి



**వాస్తవం: చందుర్తి :** చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని బస్టాండ్ ఆవరణ నుంచి పంప్ హౌస్ వరకు ఎస్సీ కాలనీలో రోడ్డు నిర్మించాలని కోరుతూ స్థానిక సర్పంచ్ కు గ్రామ ప్రజలు ఆదివారం వినతి పత్రం ఇచ్చారు. బస్టాండ్ నుండి పంప్ హౌస్ వరకు గల రోడ్డు ఇరుకు ఉండడంతో ప్రతి సారి వడ్ల కొనుగోలు సమయంలో భారీ వాహనాలు, లారీల రాకపోకలతో ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. గ్రామానికి ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వినియోగించి పంప్ హౌస్ నుండి బస్టాండ్ వరకు రోడ్డు వెడల్పు చేసి రవాణాను సులభతరంగా చేయవలసిందిగా స్థానిక సర్పంచ్‌ని పది, 11వ వార్డు ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మహా మృత్యుంజయ హోమం

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని శ్రీ గీత మందిరము -శ్రీ పాంచజన్య ధార్మిక పీఠం భక్తసమూహం ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహా మృత్యుంజయ హోమం శుద్ధ వైదిక విధానాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ శ్రీ బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ నేతృత్వంలో, త్ర్యంబకం యజామహే మంత్ర జపంతో అతి శక్తివంతంగా నిర్వహించినట్టు పంతులు తెలిపారు. పరమేశ్వరుని అనుగ్రహం కోసం భక్తులు దీక్షతో పాల్గొన్నారు.



# హర హర మహాదేవ శంభో శంకరా

**భక్తజన సముద్రంమైన వేములవాడ**
**మార్మోగిన శివనామ స్మరణాలు**
**పోటెత్తిన భక్తులు- ఆకట్టుకున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



దక్షిణ కాశిగా పేరుగాంచిన సుప్రసిద్ధి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర ఆలయంలో ఆదివారం అంగ రంగ వైభవంగా మహాశివరాత్రి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి జాతర పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులను వచ్చి స్వామిని దర్శించుకుని ముక్కులు సమర్పిస్తున్నారు. హర హర మహాదేవ శంభో శంకరా.... శివనామ స్మరణతో మార్మోగింది. అధిక సంఖ్యలో భక్తులు తరలి రాగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆలయంతో పాటు వేములవాడ పట్టణంలో విద్యుదీకరణ దీపాలంకరణ చేశారు. విద్యుత్తు దీపాలతో కలకలాడుతుంది.మహాశివరాత్రి జాతర మహోత్సవానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆధ్వర్యంలో అధికారులతో, ఆలయ అధికారులతో ప్రత్యేక ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. జాతర మహోత్సవానికి ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటన జరగకుండా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వివిధ ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో జాతర మహోత్సవంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వృద్ధులకు ప్రత్యేక ఏర్పాటు చేశారు.ప్రభుత్వ పరంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీని వాస్ శ్రీ రాజరాజేశ్వర స్వామికి పట్ట వస్త్రాలు సమర్పించి మొక్కులు సమర్పించారు. మహాశివరాత్రి జాతర మహోత్సవానికి ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, వరంగల్, ఖమ్మం తదితర జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలనుండి తరలివచ్చిన భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కలు సమర్పించారు. వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుండి ఆలయం వరకు ఉచిత ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. వచ్చే భక్తులకు ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వచ్చే భక్తులకు సేవలకు టోల్ ఫ్రీ ఏర్పాటు చేసి సేవలందించారు. ఆలయ ప్రధానార్చకులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా సంప్రదాయంగా మహాశివరాత్రి జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. విఐపిలకు ప్రత్యేక దర్శనం కోసం ఏర్పాటు చేశారు. భక్తుల కు క్యూలైన్ ఏర్పాటు చేశారు. భక్తులకు త్రాగునీరు, స్నానగ౯దులను, బయో టాయిలెట్స్ ఏర్పాటు చేశారు. చంటి పిల్లలకు పాలు తాగించేందుకు బేబీ బీటింగ్ ఏర్పాటు చేశారు. జాతర మహోత్సవానికి ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. జాతర మహోత్సవా నికి జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే , జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పర్యవేక్షిస్తున్నారు. మహా శివరాత్రి జాతర మహోత్స వానికి ఆధ్యాత్మిక సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రి జాతర మహోత్స వానికి ఆదివారం రాత్రి వరకు భక్తులు తరలివస్తుండగా మరింత రద్దీ పెరిగింది. జాతర మహోత్స వంలో ఆలయ వాహ నాల పార్కింగ్ చదును చేశారు.



# ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు



**వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్**

మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శైవక్షేత్రాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు భక్తులు పోటెత్తారు. శివనామస్మరణలతో ఆలయాల ప్రాంగణాలు మార్మోగుతున్నాయి. పరమేశ్వరుడిని దర్శించుకున్న భక్తులు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. గాజులరామారంలోని భీమేశ్వర ఆలయంలో ఉదయం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అభిషేక కార్యక్రమాలు చేశారు.సాయంత్రం స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించినట్లు పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో
# ఘనంగా శివరాత్రి



**వాస్తవం : జూబ్లీహిల్స్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఉన్న అన్ని డివిజన్‌లలోని ఆలయాల వద్ద మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల వద్ద అదివారం భక్తులు క్యూ లైన్లతో ఉండటం వాస్తవం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రిపోర్టర్‌కి కనపడింది. ఓం నమశ్శివాయ అంటూ భక్తులు చేసిన భక్తి నినాదంతో ఆలయాల ప్రాంగణాలు మారుమోగిపోయాయి.

## దహన సంస్కారాలకు
# ఆర్థిక సహాయం అందజేత
### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్‌బి



**వాస్తవం: వేములవాడ**

వేములవాడ పట్టణంలో ముదిరాజ్ వీధికి చెందిన ఉప్పుల ఎల్లయ్య ఇతనికి మగ సంతానం లేదు. భార్య ఒక కూతురు ఉంది. భార్య పేరు చంద్రకళ, కూతురుకు పెళ్లి అయ్యింది. ఉప్పుల ఎల్లయ్య శనివారం సాయంత్రం అనారోగ్యంతో మరణించడంతో దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేవని వారి దగ్గర బంధువులు తెలియ జేయడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్, సోషల్ మీడియా గ్రూపులో పోస్టు చేయగా దాతలు గొప్ప మనస్సుతో స్పందించి మానవతా దృక్పథంతో అందించిన విరాళాల రూపంలో వచ్చిన 25 వేలరూపాయలు నగదును మృతుని భార్య చంద్రకళకు ఆదివారం అందజేశారు.ఇంకా ఎవరైనా దాతలు విరాళాలు అందించేవారు ట్రస్ట్ ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 89855 88060 కు అందించినట్ల యితే నిరుపేద కుటుంబానికి చెందిన మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగు తుందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్, సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, కదారి రాములు, రేగుల శేఖర్ పాల్గొన్నారు.

# కన్నాపూర్‌లో నేత్రపర్వంగా శివపార్వతుల కళ్యాణం

**శంకరపట్నం వాస్తవం :**



కన్నాపూర్ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం మహా శివరాత్రి పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం నేత్రపర్వంగా జరిగింది. శివపార్వతుల కళ్యాణానికి పుస్తె మట్టెలు, పట్టు వస్త్రాలు, తలంబ్రాలు మాజీ ఎంపీటీసీ మోతే భాగ్యలక్ష్మి-ఎల్లారెడ్డి, పట్టు వస్త్రాలు తలంబ్రాలు ఉప సర్పం చ్ నూనె అశోక్ దంపతులు, పోలు సమ్మయ్య దంపతులు అందజేశారు. సర్పంచ్ నూనె రమ శ్రీనివాస్ ఆధ్వర్య ంలో కళ్యాణ మహోత్సవానికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషే కాలు నిర్వహించగా,ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలా డింది. శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని నేత్రపర్వంగా ఆలయ అర్చకులు మధు సూదనాచార్యులు, మురళీ కృష్ణాచార్యులు వేదమంత్రో చ్చార ణల మధ్య శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ వంగల నారా యణరెడ్డి, ధర్మారం సర్పంచ్ చింతి రెడ్డి పద్మ, మాజీ సర్పంచులు కాటం వెంకటరమణారెడ్డి, కాలువ విజయ, తాటికొండ సదానంద చారి, కాటం శివారెడ్డి, మాజీ ఉప సర్పంచ్లు ఆడితశీ కుమార్, మల్లేశం, పంజాల వెంకట య్య, నూనె రవీందర్, నర్సింగోజు రవీంద్ర చారి, నర్సింగోజు లింగ మూర్తి, నాంపల్లి రవి, గండికోట రవి, కూరపా టి సత్యనారాయణ, పిన్ రెడ్డి మహిపాల్ రెడ్డి, వంగల రవీందర్ రెడ్డి, పన్నాటి శ్రీనివాస్ రెడ్డి, కాటం శ్రీనివాస్ రెడ్డి, యాంసాని సత్యనారాయణ, వంగల మహేందర్ రెడ్డి , గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

# శివమెత్తిన ఇషాన్..

### వరల్డ్‌కప్‌లో 8-1తో పాక్‌పై టీమిండియా పైచేయి

పొట్టి ప్రపంచకప్‌లో తమకు తిరుగులేదని చాటుతూ పాకిస్థాన్‌ను మట్టికరిపించింది భారత్. ప్రేమదాస మైదానంలో ఓపెనర్ ఇషాన్ కిషన్(77) అర్ధ శతకంతో శివమెత్తగా.. బౌలింగ్ దళం విజృంభణతో టీమిండియా లీగ్ దశలో హ్యాట్రిక్ కొట్టింది. ఛేదనలో బుమ్రా(2-17), అక్షర్ పటేల్(2-29) కీలక వికెటతో పాక్‌ను పడగొట్టారు. పవర్ ప్లేలోనే నలుగురు ఔటవ్వగా.. ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగని పాక్‌ను భారత్ ఎనిమిదోసారి చిత్తు చేసింది. ఇకపై పాక్‌తో 'గ్రేటెస్ట్ రైవర్లీ అనేది ఉత్తమాటే' అని చాటింది.ప్రపంచకప్ వంటి మెగా టోర్నీలో భారత్ అంటే జడుసుకునే పాకిస్థాన్ మరోసారి మ్యాచ్‌ను అప్పగించేసింది. ఆసియా కప్‌లో టీమిండియా చేతిలో చావుదెబ్బతిన్న పాక్.. పొట్టి కప్‌లోనూ 'మా వల్ల కాదని' చేతులెత్తేసింది. మ్యాచ్‌కు ముందు 'మేము అత్యుత్తమ జట్టుతోతలపడాలని అనకుంటున్నా'మని చెప్పిన పాక్ సారథి.. అత్యుత్తమ ఆటను మాత్రం కనబరచడంలో విఫలమయ్యాడు. ఫలితంగా.. ప్రేమదాస స్టేడియంలో భారత్ నిర్దేశించిన భారీ ఛేదనలో దాయది 114 పరుగులకే కుప్పకూలి ఘోర పరాభవం మూటగట్టుకుంది.చరిత్రను మార్చలేం.. కానీ, గొప్పగా ఆడుతామని బీరాలు పలికిన పాకిస్థాన్ జట్టు ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. మొదటి ఓవర్లోనే ఓపెనర్ సహిబ్జద ఫర్హాన్(0)ను హార్దిక్ పాండ్యా(1-8) వెనక్కి పంపగా.. జస్ప్రీత్ బుమ్రా (2-17) ఒకే ఓవర్లో ఇద్దరని పెవిలియన్ పంపి దాయాదికి దిమ్మతిరిగే షాకిచ్చాడు. ఐదో ఓవర్లో రెండు ఫోర్లు ఇచ్చిన అక్షర్ పటేల్(2-29) సూపర్ డెలివరీతో బాబర్ ఆజాం (5)ను బౌల్డ్ చేసి పాక్‌ను ఒత్తిడిలో పడేశాడు. అంతే.. 34కే పాక్ నాలుగో వికెట్ కోల్పోయింది.పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు పడిన వేళ పాక్ జట్టును ఆదుకునేందుకు ఉస్మాన్ ఖాన్(44) గట్టిగానే ప్రయత్నించాడు. స్పిన్నర్లను సమర్ధంగా ఎదుర్కొంటూ బౌండరీలు బాదేస్తున్న అతడిని అక్షర్ బోల్తా కొట్టించగా.. ఇషాన్ రెప్పపాటులో స్టంపింగ్ చేశాడు. ఆ వికెట్‌లో పాక్ ఆశలు ఆవిరయ్యాయి.కాసేపటికే కుల్దీప్ వేసినలో ఫుల్‌టాస్‌కు షాట్ ఆడిన నవాజ్(4) శివం దూబేకు క్యాచ్ ఇచ్చాడు.. పార్ట్ టైమ్ స్పిన్నర్ తిలక్ ఓవర్లో షాదాబ్ ఖాన్(14) దూబేకే చిక్కడంతో పాక్ ఓటమి ఖాయమైంది. వరుణ్ చక్రవర్తి(2-17) ఒకే ఓవర్లో ఫహీం అష్రఫ్(10), అబ్రార్ అహ్మద్(0)ను ఔట్ చేసి హ్యాట్రిక్‌పై నిలిచాడు. షాహీన్ అఫ్రిది(23 నాటౌట్) కాసేపు పోరాడినా.. ఉస్మాన్ తారీఖ్()ను బౌల్డ్ చేసిన పాండ్యా పాక్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. 61 పరుగుల తేడాతో గెలుపొందింది టీమిండియా. పాకిస్థాన్ బౌలర్లను ఉతికేస్తూ భారత ఓపెనర్ ఇషాన్ కిషన్ (77) పాకిస్థాన్‌పై రెచ్చిపోయాడు. అభిషేక్ శర్మ(0) తొలి ఓవర్లోనే ఔటైనా.. విధ్వంసక ఆటతో విరుచుకుపడిన ఇషాన్ బౌండరీలతో శివాలెత్తిపోయాడు. ఒక్క పరుగుకే డేంజరస్ అభిషేక్ వికెట్ పడడంతో సంబురాల్లో మునిగిన పాక్ జట్టుకు షాకిస్తూ ఇషాన్ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. మెరుపు అర్ధ శతకంతో శుభారం భమిచ్చిన ఇషాన్ ఔటయ్యాక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(32), తిలక్ వర్మ (25)లు సమయోచితంగా ఆడ రు. ఆఖర్లో శివం దూబే(27), రింకూ సింగ్(11 నాటౌట్) మెరుపులతో టీమిండియా ప్రత్యర్థికి 176 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.








# శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

**వాస్తవం: హుస్నాబాద్ :**

మహాశివరాత్రి పర్వదినమైన ఆదివారం శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగాయి. భక్తులు తండోపతండాలుగా విచ్చేసి శివుని యొక్క అనుగ్రహానికి పాత్రులు కాగలిగారు. వేకువ జాము నుంచే మొదలైన శివాలయాలను భక్తులు బారులు తీరి ప్రత్యేక పూజలు నిర్వహించి అత్యంత భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా హుస్నాబాద్‌తో పాటు మండలంలోని గ్రామాలలో కూడా భక్తులతో లయకారుడైన శివుడు పూజలు అందుకున్నారు.హుస్నాబాద్ పట్టణంలోని శివాలయం, భవాని సహిత కాశీ మరకత లింగేశ్వర స్వామి దేవాలయం, పందిళ్ళలోని మహాలింగేశ్వర ఆలయం, తోటపల్లిలోని శివాలయం, మహమ్మదాపూర్ లోని లింగాల బండపై ఉన్న శివాలయంతో పాటు పొట్లపల్లి లో వెలసిన శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయాలలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పరమేశ్వరునికి జలాభిషేకం, పాలాభిషేకం, అర్చనలు పూజా కార్యక్రమాలు మొదలైనవి నిర్వహించారు. పందిళ్లలోని మహాలింగేశ్వర ఆలయంలో పూజను నిర్వహించిన అనంతరం భక్తులకు సిరా ప్రసాదం, అరటి పండ్లు వితరణ చేశారు. అనంతరం 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మహాలింగేశ్వర స్వామి ఆలయం లో స్వామి దర్శనానికి వచ్చిన ముస్లిం భక్తులు ప్రసాదం అందించడం ప్రత్యేక ఆకర్షణగా, కులమత భేదాలకు ప్రతీకగా నిలిచారు.



ఇందులో కాశి మరకత లింగేశ్వర స్వామి దేవాలయం పురాతనమైనది కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలిగారు. భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొని కోరిన కోరికను తీర్చమని భగవంతుని వేడుకున్నారు. శివుని యొక్క ఆశీర్వాదం అందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. భజన కార్యక్రమం, శివపార్వతుల కళ్యాణం, లింగోద్భవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. 365 రోజుల్లో శివరాత్రి రోజున గనుక శివలింగంపై జలాభిషేకం చేస్తే ఫలితం వస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం,



### స్వయంభు రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి

పొట్లపల్లిలోని స్వయంభు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుస్నా బాద్ ప్రాంతమంతా సస్యశ్యామ లంగా ఉండాలని, పాడి పంటలతో విలసిల్లాలని భగవంతున్ని వేడుకున్నారు. వచ్చే సంవత్సరం శివరాత్రి నాటికి గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి కాలువల ద్వారా నీళ్లు ఇచ్చి సస్య శ్యామలంగా చేయడానికి శివయ్య ఆశీస్సులు అందించాలని కోరుకున్నారు.

# నేడు 'పుర'పాలకవర్గాల కొలువు

**11 గంటలకు సభ్యుల ప్రమాణం**

**12:30 గంటలకు మేయర్ చైర్‌పర్సన్లు ..**

**ఆ తర్వాత డిప్యూటీ మేయర్, వైఎస్ చైర్‌పర్సన్ల ఎన్నిక**

**చేతులెత్తే విధానంలో ఎన్నిక**

**పార్టీ అభ్యర్థులకు విప్ జారీ**

**ఎక్స్ అఫీషియో సభ్యులు కీలకం**



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 :** రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో నేడు (సోమవారం) కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. ఇందుకు రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఆయా జిల్లాల కలెక్టర్ల పర్యవేక్షణలో ఈ ప్రక్రియను పూర్తిచేసేందుకు రంగం సిద్ధమైంది. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నిక ఫలి తాలు 13న ఫలి తాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు నేడు (సోమవారం) 11 గంటలకు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో సంబంధిత కమిషనర్లు ప్రమాణం చేయిస్తారు. అనంతరం చైర్మన్/వైఎస్ చైర్మన్, మేయర్/డిప్యూటీ మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేస్తారు. కోరం(సగం మంది ఎన్నికైన సభ్యులు)హాజరైతే మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్మన్/వైఎస్ చైర్మన్, మేయర్/డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రక్రియకు ఉపక్రమిస్తారు. కోరం లేకుంటే ఎన్నికను మరో రోజుకు వాయిదా వేస్తారు. ఎన్నికైన వార్డు సభ్యులు మాత్రమే మేయర్ లేదా చైర్‌పర్సన్ పదవులకు పోటీ చేయడానికి అర్హులు. రిజర్వేషన్లు అమలులో ఉన్నచోట ఆయా క్యాటగిరీల వ్యక్తులు మాత్రమే పోటీ చేయాలి. చేతులెత్తడం ద్వారా ఎన్నిక జరుగనున్నది. మొదట మేయర్ లే దా చైర్‌పర్సన్ ఎన్నిక ఉంటుంది. ఆ తర్వాత డిప్యూటీ మేయర్ లేదా వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక చేపడతారు. ఒకే అభ్యర్థి ఉంటే ఏకగ్రీవంగా ప్రకటిస్తారు. ఒకరి కంటే ఎకువ మంది ఉంటే ఎకువ ఓట్లు వచ్చిన వారిని విజేతగా ప్రకటిస్తారు. ఓట్లు సమానంగా వస్తే లాటరీ ద్వారా విజేతను నిర్ణయిస్తారు.ఆయా పార్టీలు తమ సభ్యులకు నిర్దిష్ట అభ్యర్థికే ఓటు వేయాలని విప్ జారీ చేస్తాయి. ఒకవేళ ఎవరైనా సభ్యుడు పార్టీ విప్ పాటించకుండా వేరే వారికి ఓటు వేస్తే, వారి సభ్యత్వం రద్దవుతుంది. విప్ ఉల్లంఘనపై పార్టీలు మూడు రోజుల్లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలి. కలెక్టర్ వారంలో సదరు సభ్యుడి వివరణ కోరతారు. సరైన సమాధానం ఇవ్వకపోతే సభ్యత్వం రద్దు చేస్తారు. కానీ, వారు వేసిన ఓటు మాత్రం చెల్లుబాటు అవుతుంది.ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఓటు వేసే అధికారం కలిగి ఉంటారు. ప్రస్తుతం ఎక్స్ అఫీషియో సభ్యుల ఓటింగ్ నిబంధనల్లో మార్పులు చేశారు. గతంలో రాజ్యసభ ఎంపీ, ఎమ్మెల్సీలు ఏ మున్సిపాలిటీ లేదా కార్పొరేషన్‌లోనైనా ఓటువేసే అవకాశం ఉండగా, దానిని మార్చి ఆయా మున్సిపాలిటీల పరిధిలోని సభ్యులకే ఓటు వేసే అవకాశం కల్పించారు.

# పీవీ ఎక్స్ప్రెస్ వే పై
# భారీ వాహనాల ఎంట్రీ



**చోద్యం చూస్తున్న ట్రాఫిక్ పోలీసులు**

**వాస్తవం : రాజేంద్రనగర్**

పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ వే పై నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్న భారీ ట్రాన్స్పోర్ట్ వాహనాలు. శనివారం రాత్రి సమయంలో పీవీ ఎక్స్ ప్రెస్ వే పై కర్ణాటక కు చెందిన ఇసుక లారీతో పాటు ట్రావెల్స్ బస్సు, ద్విచక్ర వాహనం యాక్టివా వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. మెహదీపట్నం నుండి అరాంఘర్ వైపు ఈ వాహనాలు బయలుదేరాయి. అడపాదడపా ఈ ఫ్లైఓవర్ పై కారు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. మరి భారీ వాహనాల ఎంట్రీతో ప్రమాదాలు ఏ స్థాయిలో ఉంటాయో ఊహించుకోవచ్చు. చిన్న చిన్న వాహనాల ఫోటోలు తీసే ట్రాఫిక్ పోలీసులకు ఈ భారీ వాహనాల ఎంట్రీ కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హైదరాబాదులోని పీవీ ఎక్స్ప్రెస్ వే (మెహిదీపట్నం - ఆరాంఘర్) పై భారీ వాహనాలకు, లారీలకు, ఆటోలకు, ద్విచక్ర వాహనాలకు కఠినమైన నిషేధం ఉంది. ఈ 11.6 కి.మీ ఎత్తైన మార్గం కేవలం తేలికపాటి వాహనాలు, కార్లు శంషాబాద్ విమానాశ్రయానికి వేగంగా వెళ్లడం కోసం రూపొందించబడింది. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు భారీగానే ఉంటాయి. అయినా ఇవి ఏమి పట్టించుకోకుండా కొంతమంది వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తూ ట్రాఫిక్ పోలీసులకు సవాలు విసురుతున్నారు.

